www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305
SCAN ME

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 255 | శుక్రవారం | 27, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

- అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

**న్యూఢిల్లీ,జూన్ 26(వార్త వేదిక సూర్య):** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు.

మిగతా 2లో..

# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

- యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి
- డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీఎం పిలుపు



**హైదరాబాద్,జూన్ 26(వార్త వేదిక సూర్య):** మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్య కరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు.

డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలురకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు

మిగతా 2లో..



## స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే బాధ్యత యాజమాన్యాలదే

- ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే
- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ వ్యవిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూన్26(వార్త వేదిక సూర్య):** స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్

మిగతా 2లో..

## బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

- స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
- బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్,జూన్ 26(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు.



గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఒకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది

మిగతా 2లో..

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

- జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్ 26(వార్త వేదిక సూర్య):** ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్

మిగతా 2లో..

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

- దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
- భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య



**ముంబై,జూన్26(వార్త వేదిక సూర్య):** భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నత మైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన

మిగతా 2లో..



## అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లు మార్పు


- ఇందిర క్యాంటీన్లుగా మారుస్తూ నిర్ణయం

**హైదరాబాద్,జూన్ 26(వార్త వేదిక సూర్య):** అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిర క్యాంటీన్లుగా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో కేవలం రూ.5 కే భోజనం పెడుతూ పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరు మార్చేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నపూర్ణ కేంద్రాలకు ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.భోజన కేంద్రాలలో ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం మాత్రమే పెడుతున్నారు. ఇక నుంచి ఇందిరా క్యాంటీన్లలో 5 రూపాయల భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ (టిఫిన్) అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే విధంగా భోజన కేంద్రాలకు పర్మనెంట్ ప్లేస్, నిర్మాణాల పునరుద్ధరణ కు కమిటీ ఆమోదం

మిగతా 2లో..

## మరో మూడేళ్లు సీఎం రేవంత్ రెడ్డే

- ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్య మంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను

మిగతా 2లో..



## శివన్నగూడెం రిజర్వాయర్ నుండి నారాయణ్‌పూర్, చౌటుప్పల్ మండలాలకు నీరందించడానికి డిపిఆర్ రెడీ చేయండి

- నియోజకవర్గ వ్యాప్తంగా వున్న వాగులపై వీలైనన్ని చెక్ డ్యాములు నిర్మించాలి
- నియోజకవర్గంలో 148 చెరువులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పటిష్టంగా అభివృద్ధి చేసుకోవాలి
- శివన్నగూడెం రిజర్వాయర్ ద్వారా చెరువులు నింపుకునేలా కనెక్టివిటీని రూపొందించుకోవాలి
- ఇరిగేషన్ సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు,(వార్తవేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గంలో నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శివన్న గూడెం రిజర్వాయర్ నుండి సంస్థాన్ నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు నీటిని తరలించడానికి డి పి ఆర్ ను రెడీ చేయాలన్నారు... శివన్న గూడెం రిజర్వాయర్ ఎఫ్ ఆర్ ఎల్ నుండి ఎన్ని మీటర్ల మేర ఎత్తు నుండి నీటిని పంపు చేయాలని, ఎన్నిచోట్ల నీటిని ఎత్తిపోయాలనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో ఉన్న వాగులపై వీలైనన్ని చెక్ డ్యాములు నిర్మించాలని, ఈ చెక్ డ్యాములు నిర్మించడం వల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా పరిసర ప్రాంతాల భూములు కూడా వ్యవసాయానికి అనుకూలంగా మారుతాయన్నారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 148

మిగతా 2లో..

## సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

- పుస్తకం ప్రచురించి పంచుతాం
- కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు
- తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- పోలవరంలో భద్రాచలం మునుగుతున్నా స్పందన ఏదీ..?
- ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

**హైదరాబాద్,జూన్ 26(వార్త వేదిక సూర్య):** సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో



మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా

మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

- రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల
- దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట



**హైదరాబాద్,జూన్26(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## శివన్నగూడెం రిజర్వాయర్ నుండి నారాయణ్‌పూర్, చౌటుప్పల్ మండలాలకు నీరందించడానికి డిపిఆర్ రెడీ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చెరువులను అభివృద్ధి చేసుకోవడానికి ఎస్ ఎస్ ఆర్ రెడీ చేయాలన్నారు. ప్రతి చెరువులో చెట్ల తొలగింపు, పూడికతీత, చెరువు కట్టను పటిష్టం చేయడం, అలుగును పటిష్టం చేసే పనులకు ఎంత ఖర్చవుతుందో డీటెయిల్డ్‌గా రిపోర్టు రెడీ చేయమన్నారు. ఈ అభివృద్ధి చేసుకునే చెరువులకు భవిష్యత్తులో శివన్న గూడెం రిజర్వాయర్ ద్వారా నీటిని తీసుకొచ్చేలా కనెక్టివిటీ ప్రణాళికను కూడా రూపొందించుకోవాలన్నారు.. భవిష్యత్తులో నియోజకవర్గంలో నీటి కొరత రాకుండా ఉన్న వనరులను సద్వినియోగపరుచుకుంటూ చెక్ డ్యామ్‌ల నిర్మాణం ద్వారా, చెరువుల అభివృద్ధి ద్వారా ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకునే విధంగా అభివృద్ధి చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మర్రిగూడెం ఈ ఈ రాములు, చౌటుప్పల్ మనోహర్, డి ఈ లు ఏఈలు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళు ్తన్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్‌ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్‌ఎస్)లోకి అడుగుపెట్టి శు భాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్‌ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్ ÷÷-లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్‌ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం-4 బృందం ఐఎస్‌ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నియెవ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ చేరుకున్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

## బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

(మొదటి పేజీ తరువాయి)

అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. ÷ఖజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మరో మూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎలోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్ష్యమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్‌ల సంస్కృతి మొదలైందన్నారు.

కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం ? బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి కూడా పోలవరం ? బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్ గా ఇచ్చారని అన్నారు. ఆంధ్రా బిర్యానీ ఎట్లా ఉంటుందో గతంలోనే కేసీఆర్ చెప్పారని అన్నారు. పోలవరం ముంపు సమస్యను చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రగతి ఎజెండాలో చేర్చి చివరి నిమిషంలో చర్చను ఎత్తివేసిందని మండిపడ్డారు. భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నా తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూణే మెట్రో రైల్ కు కేంద్ర కేబినెట్ లో రూ.3,500 కోట్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు ఇవ్వలేదని నిలదీశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలకు నిధులు తెచ్చే సత్తా లేదని మండిపడ్డారు.

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లు మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. ఇక నగరంలో ఉన్న టాయిలెట్లను పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అలాగే హైదరాబాద్ ను బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సిటీలోని జంక్షన్స్ దగ్గ ఉన్న బెగ్గర్స్ ను గుర్తించి షెల్టర్ హోమ్స్ కు తరలిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. యాచకుల నుంచి వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు . నగరంలో పబ్లిక్ ను యాచకులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పౌరసంఘం అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) విభాగం గత రెండు మూడు రోజులుగా ఈ ఆపరేషన్‌ను ముమ్మరం చేసింది. ప్రధాన జంక్షన్లు, దేవాలయాలు, మసీదులు, జన సమూహ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, వైద్య పరీక్షలు చేసి జిహెచ్ఎంసి షెల్టర్ హోమ్‌లకు తరలిస్తున్నారు. గత వారం రోజుల్లో 221 మంది బెగ్గర్స్ ను గుర్తించారు జీహెచ్ఎంసీ అధికారులు.. వీరిలో 173 మంది పురుషులు, 37 మంది మహిళలు, 11 మంది పిల్లలు ఉన్నారు. 19 మందిని షెల్టర్ హోమ్స్ కు తరలించారు. మిగతా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బషీర్ బాగ్, సెక్రెటిరియట్, నాంపల్లి, బేగంబజార్ తో పాటు ఇతర జంక్షన్స్ లో ఉన్న బెగ్గర్స్ ను తిరలించారు అధికారులు. బెగ్గర్స్ తో పాటు ఫుట్ పాత్ పై ఉండేవారిని తరలించే పక్రియ రెగ్యులర్ గా కొనసాగుతుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ చెప్పారు. ఈ స్పెషల్ డ్రైవ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

(మొదటి పేజీ తరువాయి)

తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నత మైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయ పడ్డారు. ' చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి' అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలను కొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి' అని దిల్‌రాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలనిపించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి.

మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి.






విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం'అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. 'మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరపున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగు చేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం' అని అన్నారు.

# స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే బాధ్యత యాజమాన్యాలదే

మొదటి పేజీ తరువాయి)

దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు.

శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం
చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. స్టబెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

### 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా

### నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి

**నిజామాబాద్,జూన్26(వార్త వేదిక సూర్య):** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు.

ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను



పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.







## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీఐ రేణుక రెడ్డి

**విద్యార్థులు, పోలీసుల,ఉపాధ్యాయులు, ఆధ్వర్యంలో ర్యాలీ.**

**మెదక్ జిల్లా, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** పెద్ద శంకరంపేట యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ రేణుకా రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన పేటలో నిర్వహించిన కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీసు శాఖ విద్యాశాఖల ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర,బాలికలు కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి సి ఐ రేణుకా రెడ్డి మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఎన్నో కుటుంబాలు కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమయ్యాయి అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత నిర్వీర్యం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని తగ్గించడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసు విద్యాశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాలను విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి , ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్ వైజర్‌లు , అంగన్వాడి టీచర్‌లు పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా.. టై, బెల్ట్ షూస్ పంపిణీ

**మునుగోడు, జూన్ 25 (వార్త వేదిక సూర్య):**

నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని( పీఎం (శ్రీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు 200 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేటు పాఠశాల కంటే మిన్నగా ఆహ్లాదకరమైన




వాతావరణంలో విశాలమైన తరగతి గదులు, ఆట వస్తువులు, స్కూల్ యూనిఫామ్, మంచి గ్రంథాలయం, కంప్యూటర్ శిక్షణ, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ఇలాంటి అనేక వసతులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి. వాటితో పాటు ఈ సంవత్సరం షూస్ ,టై, కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ బడి ఉండగా ఫీజులు ఎందుకు దండగ మన పిల్లలను మన ఊరు బడిలోనే చదివిద్దాం ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అని మన పాఠశాలలో కంప్యూటర్ విద్య బోధన తో పాటు అత్యధిక సదుపాయాలతో సైన్స్ ల్యాబ్ విశాలమైన ఆటస్థలం అన్ని హంగులతో కూడిన మంచి పాఠశాల వాతావరణం ఉన్నదని అందుకే గ్రామంలో ఉన్న విద్యార్థులను మన పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, దత్తతేశ్వర్, వెంకటేశ్వర్లు, విలియం రాజు, తెలుగు ఉపాధ్యాయుడు గేర నరసింహ, లింగమ్మ, వెంకన్న, రాఘవేందర్ మహేష్, అంజిలమ్మ, అంజయ్య సావిత్రమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది

- **నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**
- **నేడు చేగుంట గ్రామంలో ఎమ్ ఎన్ ఎస్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**
- **జిల్లా ఎస్పీ నీ కలిసి ఆహ్వానించిన ఏం ఎన్ ఎస్ జిల్లా అధ్యక్షుడు పాలుమూరు రాజు ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కర్ల నిలకంఠం , సంయుక్త కార్యదర్శి కటికెం రమేష్ గౌడ్**

**నాగర్ కర్నూల్, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** మూఢనమ్మకాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందనీ , మూఢనమ్మకాల నిర్మూలన అందరి బాధ్యత నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు . ఇటీవల జిల్లాలోని తిమ్మాజీపేట మండలం చేగుంట గ్రామంలో జరిగిన మూఢనమ్మకాల సంఘటనపై ప్రజల్ని చైతన్యపరచడానికి చెగుంట గ్రామంలో శుక్రవారం సాయంత్రం మూడ నమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ బోవు కార్యక్రమానికి ఆయన్ని ముఖ్య అతిథిగా ఆహ్వానించడానికి జిల్లా అధ్యక్షుడు పాలుమూరు రాజు ,జిల్లా వర్కింగ్



ప్రెసిడెంట్ చెక్కర్ల నిలకంఠం , సంయుక్త కార్యదర్శి కటికెం రమేష్ గౌడ్ , కలిసి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీనీ కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న మూఢనమ్మకాల సంఘటనపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది .మూఢనమ్మకాల నిర్మూలన సంఘం చేస్తున్న కార్యక్రమాలను ఎస్పీ గ ప్రత్యేకంగా ప్రశంసించారు. మూఢనమ్మకాల నిర్మూలనకు అందరు కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా చైతన్యం కోసం బైరి నరేష్ నేతృత్వంలో నడుస్తున్న ఎమ్ ఎన్ ఎస్ నాయకులు చేస్తున్న నిస్వార్ధ సేవలు గొప్పవని అన్నారు. మీ కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. శుక్రవారం జరగబోవు కార్యక్రమంలో విలు ఉంటే నేను పాల్గొంట లేదా మా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

# బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి

**నల్లగొండ,జూన్ 25 (వార్త వేదిక సూర్య):**
ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం లోని బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ కింద తక్కిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేస్తే నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ



విషయంలో రైతులు సహకరించి త్వరితగతిన భూములను అప్పగించాలని, తద్వారా కాల్వ పనులను వేగవంతం చేసి పూర్తి చేసి రిజర్వాయర్ కింది లక్ష ఎకరాలకు సాగు నిరూ అందించేందుకు ప్రభుత్వానికి వీలవుతుందని తెలిపారు. గురువారం ఆయన బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
కాగా గత డిసెంబర్ 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రిజర్వాయర్ ను ప్రారంభించి రిజర్వాయర్ కింది భూములకు సాగునీరు అందించడం జరిగింది. మూడు నెలల క్రితం కూడా ఒకసారి సాగునీటిని విడుదల



చేయగా, బుధవారం ఒక పంపును, గురువారం మరో పంపును రెండు పంపులను ఆన్ చేసి పానగల్ ఉదయ సముద్రం నుండి నీటిని బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్లోకి నింపుతున్నారు. రెండు రోజుల్లో దాదాపుగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండనుంది. సుమారు 960 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్ లోకి రానుంది. గతంలో లాగే ఈ సంవత్సరం రైతులు పంటలు సాగు చేసుకునేందుకు, అలాగే చెరువులు నింపుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతులతో మంత్రి మాట్లాడుతూ.. బ్రాహ్మణ వెల్లెముల కింద అనుకున్నట్లుగానే లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే ఇంకా 1800 ఎకరాల భూసేకరణ మిగిలిపోయి ఉందని, ఈ భూములను త్వరితగతిన ప్రభుత్వానికి అప్పజెప్పితే కాలువలను త్వరగా తవ్వడం జరుగుతుందని, తద్వారా అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రైతులతో అన్నారు. భూములు అప్పగించిన రైతులకు చెల్లింపులలో జాప్యం చేయొద్దని పక్కనే ఉన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శ్రీనివాస్ రెడ్డి , ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.





# మైలర్‌దేవ్‌పల్లి డివిజన్-2లో వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో వికసిత భారత్ కార్యక్రమం

**దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'మా కే నామ్ పే ఏక్ పెడ్' కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తున్నాం.**

**మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం', 'వృక్షో రక్షితః రక్షితః' అనే నినాదాలు ప్రతి ఒక్కరిలో చైతన్యం కలిగించాలి : జిల్లా అధ్యక్షులు పతంగి రాజభూపాల్ గౌడ్**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 25 (వార్త వేదిక సూర్య):**
పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజభూపాల్ గౌడ్ వెల్లడించారు. వికసిత భారత్ అమృత కాలం కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ -2 అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గగన్ పహాడ్ లో వికసిత భారత్ అమృత కాలం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ హాజరు అయ్యారు. గగన్ పహాడ్ లో 300 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'మా కే నామ్ పే ఏక్ పెడ్' కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ఇప్పటికే జిల్లాలో సుమారు 74 వేల మొక్కలు నాటాం. లక్ష మొక్కల నాటే లక్ష్యంతో ప్రతి కార్యకర్త ఒక మొక్కను నాటాలి,అని తెలిపారు. పచ్చదనం పెరిగితేనే జీవావరణ సమతుల్యత కొనసాగుతుంది. చెట్లు మన ఆరోగ్యానికి, మన భవిష్యత్తుకు తోడ్పడతాయి. అందుకే 'చెట్లు ప్రగతికి మెట్లు' 'వృక్షో రక్షితః రక్షితః' అనే భావనతో ముందుకెళ్తున్నాం. ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి,అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పట్ల కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహం ఉందని, త్వరలో లక్ష మొక్కల లక్ష్యం చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా డివిజన్ -2 అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ... మనం నాటే ప్రతి మొక్క రేపటి పుట్టినతరం కోసం పెట్టే పెట్టుబడి. ఈ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది అని చెప్పారు. పర్యావరణ పరిరక్షణను లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక మొక్కను నాటి, సమాజానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నరేగుడం మల్లా రెడ్డీ, జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీదర్ ,అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కడెం సుధాకర్ , రాష్ట్ర మజ్దూర్ సెల్ కార్యవర్గం సభ్యులు అడికే రాజు, పార్లమెంట్ దళిత మోర్చా ఇంచార్జ్ జోగి రవి, జయనంద్ రెడ్డి, జిల్లా కార్యవర్గం సభ్యులు సబాధ విజయ్ కుమారు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ గుప్తా, జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి సంతోష్ గౌడ్, అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనరు బొమ్మరాజు నర సింహ అత్తాపూర్ ప్రెసిడెంట్ సుల్గే వెంకటేష్, సీనియర్ నాయకులు అంజి, కొండల, నర్సు రెడ్డి, జే నగేష్ , వల్లరి శ్రీనివాస్ ,జే ఎం శ్రీనివాస్ ,రాముల యాదవ్ శంకర్,జోగు విజయ్ , ప్రేమ్, నందు ,డి వేణు కుమార్ డివిజన్ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రామ రావు, గురుమా గణేష్, రాగ్వేందర్ రెడ్డి, శరణ్ చోటు పాల్గొన్నారు.





# డ్రగ్స్‌పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలలి

- **జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**
- **భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దు**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
- **జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ**

**నల్లగొండ,జూన్ 25 (వార్త వేదిక సూర్య):** భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని ,ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నా మన్నారు. త్వరలోనే సి ఎం తో దీనిని ప్రారంభిస్తామని, డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని,విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని,20 ఏండ్ల వరకు చదువు,స్పోర్ట్స్,యోగపై దృష్టిపెట్టాలని,కోరారు. విద్యార్థులు, యువత సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని,చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని, ప్రకాశం బజార్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని,డిజిటల్ తరగతుల తో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులకు ఎం కావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ,మంత్రిగా సహకారం అందిస్తామన్నారు. డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉండాల ని,హైద్రాబాద్‌లో డ్రగ్స్‌పై కఠిన చర్యలుతీసుకొంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ.. మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని,డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు.నల్గొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలోఅందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దనికోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డి డబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి.డి ఈ ఓ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి,ఎస్ పిలు కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# సంయుక్త కృషితోనే వ్యసన నిర్మూలన సాధ్యం


**పోలీస్, విద్యా శాఖల సమన్వయం**

**స్వస్థ యువతే దేశ భవిత' - మాదకద్రవ్య వ్యసన వ్యతిరేక దినోత్సవ సందేశం**

**డ్రగ్స్‌కు చెక్ - భవిష్యత్తుకు ప్రోత్సాహం!"**

**"నషా ముక్త భారత్ - ఆరోగ్యవంతమైన భారతం!"**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 25 (వార్త వేదిక సూర్య):**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యవస్థ నిర్మూలన దినోత్సవం, నషా ముక్త భారత్ సందర్భంగా శేర్లింగంపల్లి ప్రాజెక్ట్(ఐ సి డి ఎస్ )సి డి పిఓ కవిత, సూపర్వేజర్ పద్మజ ఆధ్వర్యంలో గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ అధ్యక్షతన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యసన నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిగా రాజేంద్రనగర్ ఎస్ ఐ భాను ప్రకాష్, అత్తాపూర్ ఎస్ ఐ జైరాజ్, షీ టీమ్ ఎస్ ఐ ప్రకాష్ మండల విద్యా అధికారి శంకర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వాడకం మన సమాజానికి ప్రమాదకరం. యువత ఈ వ్యసనాల బారిన పడకుండా, స్ఫూర్తిదాయకమైన జీవితం గడిపేలా కుటుంబ




సభ్యులు, ఉపాధ్యాయులు మరియు అధికారులు కలిసి కృషి చేయాలి. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో సరైన అవగాహన పెంపొందించడం చాలా అవసరం. ప్రభుత్వ విధానాలు, పోలీసు విభాగం, విద్యా శాఖ సమన్వయంతో మాదకద్రవ్యాల నివారణకు నిరంతరం చైతన్యం కల్పిస్తున్నాం అని పేర్కొన్నారు. అలాగే,ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో అవగాహన పెరిగి, నష్టాలను అర్థం చేసుకుని, సమాజం పట్ల బాధ్యతతో ప్రవర్తించేలా మారాలి. విద్యార్థులు చదువులో ముందుండాలి. తమ కుటుంబాలకు గౌరవం తీసుకురావాలి. మాదకద్రవ్యాలు తమ జీవన ప్రగతిని నిలిపివేస్తాయని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ పి నావాదాయ గౌడ్,మెడికల్ ఆఫీసర్ వినీత్, లెక్చరర్ మురళి, రామకృష్ణ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ**

**మునుగోడు, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని,ఈ సందర్భంగా జులై 7న రాబోతున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకొని ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర



అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్ మాదిగ,బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బ రవి,ఉపాధ్యక్షుడు పందుల వెంకన్న,ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు దుబ్బ పురుషోత్తం,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు పందుల అశోక్,పందుల సంపత్,పోలే వెంకటేశ్వర్లు,పందుల నరసింహా, దుబ్బ విజయభాస్కర్, పందుల ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# రామన్నపేట ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

**రామన్నపేట, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరించి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రామన్నపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లకు కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ గా ఉండడం వచ్చే డాక్టర్లు కూడా సకాలంలో రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రసవాలు కూడా సరిగ్గా జరగడం లేదని అన్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులుడి రోగులపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో ప్రకటించిన మాదిరిగా 100పడకలుగా మార్చి నూతన భవనానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కారం చేయాలన్నారు. ఆస్పత్రి నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని, వెంటనే గైనకాలజిస్టును స్థానికంగా ఉండే విధంగా,కాన్పుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని, పేదల వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.





ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయ భాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం,గుండాల నరేష్,గుండాల ప్రసాద్, బావండ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసినందుకు సంబరాలా

## - నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** రైతులను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా రేవంత్ రెడ్డి అని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు, గురువారం నాడు రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామ మహిళలతో ఆయన మాట్లాడారు, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోయామని, తులం బంగారం ఊసే లేదని వారు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తితో తమ గోడును వెళ్లబోసుకున్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ సర్కార్ రైతు సంబరాల పేరిట హడావుడి చేస్తోందని చిరుమర్తి ఫైర్ అయ్యారు, రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు, రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టుబడి సాయంగా కేసీఆర్ గారు ప్రారంభించిన పథకం ద్వారా గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడతా పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అంటూ ఆయన ప్రశ్నించారు, సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా అంటూ ఫైర్ అయ్యారు, రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా రైతు నడ్డి విరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నారన్న విషయం రైతులకు స్పష్టంగా అర్థం అయ్యే రైతు సంబరాల్లో రైతులెవ్వరు పాల్గొనటం లేదన్నారు, ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారనీ, ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు...



# బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి

## బా.జ.పా.మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ డిమాండ్

**మోత్కూరు,జూన్ 26 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీలకు డిక్లరేషన్ ఇచ్చిన హామీలలో భాగంగా 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బా.జ.పా. మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు మండల కేంద్రంలో భాజపా కార్యాలయంలో జరిగిన బా. జ .పా .ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కోర్టులో కేసు ఉందని షాకుతో రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం సరైన విధానం కాదన్నారు. రాజ్యాంగంలోని 253 డి.6 టి 6 ప్రకారం స్థానిక సంస్థలలో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేసుకోవచ్చని నిబంధనలు ఉన్నప్పటికీ బీసీలను ఎదగనివ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాలైన తమిళనాడు,70% బీహార్ 69% బీసీలకు రిజర్వేషన్లు అమలు అవుతుంటే ఇక్కడ ఎందుకు అమలు సాధ్యం కావటం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీని తప్పించుకోవడానికి కాంగ్రెస్.పార్టీ కపట నాటక మాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలో వస్తే కుల గణన చేసి బీసీలకు చట్టబద్ధత కల్పిస్తామని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇవ్వడంతోనే ఆ పార్టీకి పార్లమెంట్ సీట్లు 99 వచ్చాయని పేర్కొన్నారు.




ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని మధు సూదన్ కోరారు. బీసీలను మోసం చేయడానికి ప్రయత్నిస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలే ఆ పార్టీకి బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో బా.జ.పా. మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, లేల్లెల బాలనర్సయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కొంపెల్లి గణేష్, ప్రధాన కార్యదర్శులు పైళ్లసతీష్, వేముల దశరథ కార్యదర్శులు బండ నర్సింహ్మా,, సుతారపు వెంకన్న, శక్తి కేంద్రం ఇంచార్జి కక్కిరేణి మల్లేశం కోశాధికారి కడమంచి సైదులు మండల నాయకులు ఇట్టబోయిన ఆంజనేయులు, నాయిని ఉపేందర్, ముక్కాముల గణేష్, అళ్ల ప్రసాద్, శ్యామల నరేందర్, మత్స్యగిరి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత : జ్ఞాన చైతన్యానంద స్వామి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జగత్ గురు గీతాశ్రమ వ్యవస్థాపకులు వేదాంత జ్ఞాన రత్న పూజ బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ అన్నారు.

గురువారం పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం ఆధ్వర్యంన ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞ సప్తాహం కార్యక్రమం నిర్వహించారు. కైవల్యో పనిషత్, భవద్గీతలోని దైవాసుర సంపద్వి బాగా యోగంపై ప్రవచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలు అల వర్చుకోవాలని, సత్కార్యాలు చేపట్టాలని సూచించారు. శాస్త్ర విధిని విడిచి




కోరికలను అనుసరించి ప్రవర్తించుచున్నాడో అతను సిద్ధిని పొందలేదని అన్నారు.

ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం అధ్యక్షులు బల్ల దుర్వాసులు, వ్యవస్థాపక అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి పంతులు, ప్రధాన కార్యదర్శి గుర్రం కృష్ణ, ఉపాధ్యక్షులు సకినాల నాగయ్య, ప్రతినిధులు తడక ఆంజనేయులు, కటకం నరహరి, మాచర్ల కృష్ణానందం రవ్వ లక్ష్మయ్య, పుప్పాల నాగేశ్వర్, మహేశ్వరం ప్రసాద్, మాకం నరేందర్, ఆడెపు బాలకృష్ణ, రుద్ర అక్షయ్ ,భోగ పాండు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంన మత్తు పదార్థాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులతో మాదకద్రవ్యాల నిరోధక నికి ప్రతిజ్ఞ చేయించారు . ఈ సందర్భంగా స్థానిక ఎస్. ఐ. కంచర్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

యువత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడంతో అనేక నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్చిన్న మవుతున్నాయని అన్నారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత భాగస్వాములు కావాలని డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యార సందీప్, జాంగిర్, పోలీసులు కళాకారులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాని వెంటనే ప్రారంభించి అర్హులకు ఇవ్వాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

**నల్లగొండ,జూన్ 26 (వార్తా వేదిక సూర్య):** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి వై ఎఫ్ ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకు వస్తున్నాము అన్ని ప్రకటించారు. జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం




రోజు నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించిది, కాని ఇంతవరకు మళ్ళీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదు.రాష్ట్రం లో 16లక్ష ల మంది దర ఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి కోసం బ్యాంకులు రుణాలు ఇవ్వక, అనేక మంది అప్పుల పాలు అయి ప్రాణాలు తీసుకున్నారు. యువత తమ కాళ్ళమీద నిలబడే విధంగా ఆదుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో డి వైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యంరవినాయక్, జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, జిల్లా నాయకులు పతని శ్రీను, కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, మహ్మద్ అక్రమ్, పాలది కార్తీక్, వంశీ, ఏడుకొండలు,బొడ్డుపల్లి నరేష్, బూర్గు గోపి క్రిష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**వలిగొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** విత్తన, ఎరువుల దుకాణా యజమానులు నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ( పిడి యాక్ట్ ) నమోదు చేస్తామని వ్యవసాయ అధికారిని ఏ డి ఏ నీలిమ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని వివిధ ఎరువులు, విత్తనాల దుకాణాలపై జిల్లా ప్రత్యేక స్క్వాడ్ తో వారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మాట్లాడుతూ దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే రైతులకు సరైన దిగుబడి రాక నష్టపోతారని, ప్రభుత్వ ఆమోదం పొందిన నాణ్యమైన విత్తనాలు విక్రాయించాలని యజమానులకు సూచించారు. రైతులు ప్రభుత్వం అందజేసిన లైసెన్స్ ఉన్న దుకాణాల్లో విత్తనాలు ఖరీదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి అంజనీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నీల స్వామి యాదవ్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన నీల స్వామి యాదవ్ యాదవ సంఘం అధ్యక్షులు మరణించడం జరిగింది. వారి యొక్క దశదినకర్మ కార్యక్రమమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,ఎండి ఆమీర్, జిల్లా నాయకులు ఎస్.కె చాంద్ , యువజన విభాగం మండల అధ్యక్షులు బత్తుల వెంకన్న, ఉప సర్పంచ్ బత్తిని మహేష్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు ముక్కామల సత్తయ్య, మారోజు అనంత చారి, పులిపలుపుల వీరస్వామి, ఆవుల శ్రీధర్, ఆవుల లక్ష్మీనారాయణ, కొమ్ము మచ్చ గిరి, పావురాల నరసింహ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరిక

**ఆత్మకూరు (ఎం), జూన్ 26 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం),మండలం కొరటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పరుక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. చుంచు వీరస్వామి, చుంచు అంజయ్య, చుంచు అనిత, పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.హెచ్.ఓ.ను ఆత్మీయ సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు పోలీస్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన ఎస్. హెచ్. ఓ. సీ.ఐ. వెంకటేశ్వర్లు లను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చు అందించి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల



యాదగిరిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలి మల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు బయ్యని రాజు, పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను నేత తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY










## మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి

**రామన్నపేట, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రామన్నపేట జూనియర్ కాలేజీలో జరిగిన సదస్సులో రామన్నపేట బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ ఎండి మజీద్,సీఐ వెంకటేశ్వర్లు, ప్యానల్ లాయర్ మామిడి వెంకట్ రెడ్డి, మాట్లాడు తూ సమాజంలో విస్తృతంగా గంజాయి మాదకద్రవ్యాలు సేవించడం అక్రమ రవాణా చేయడం జరుగుతుందని అక్రమ రవాణా ను అరికట్టడం ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని వారు అన్నారు అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్, బర్ల డేవిడ్, మొగులయ్య జగతయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి,ఎక్సైజ్ ఎస్సైశివ కృష్ణ ఎస్సై,మల్లయ్య కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది బాలగోని సాయి , తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**వలిగొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
జులై 9 న జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కప ల్లి సురేందర్ అన్నారు. గురువారం సమ్మె నోటీసులు మండలకేంద్రంలోని వివిధ శాఖల అధికారులకు అందజేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, గతంలో బ్రిటిష్ కాలం నాడు కార్మికులు తమ ప్రాణాలను అర్పించి పోరాడి సాధించుకున్న 29



కార్మిక చట్టాలను సవరణ పేరుతో ప్రభుత్వం మారుస్తూ కార్మికుల గొంతు కోసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులుశ్రమకు తగ్గ వేతనం అడిగే హక్కును కోల్పోతున్నారని అన్నారు. కార్మికులు ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న పనిగంటల విధానాన్ని మారుస్తూ 8 గంటల నుండి 12 గంటలకు పెంచుతుంది.దానితో కార్మికుల శ్రమ దోపిడికి గురవుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై దేశవ్యాప్తంగా జులై 9న జరిగనున్న సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండే నరసింహ, ఎడవెల్లి ఎల్లమయ్య, మధు, లింగస్వామి, జనార్దన్, స్వామి, లలిత, రేణుక, శ్రీను, సత్తయ్య, రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేస్తుంది

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య
### మండల కేంద్రంలో నాయకులతో సమావేశం

**మోటకొండూరు, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా వేశామని చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మోటకొండూరు మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు.

మండల కేంద్రంలో బీఅర్ఎస్ నేతలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులకు ఎవరికి



కూడా పూర్తిస్థాయిలో రైతు భరోసా పడలేదని అన్నారు. కాంగ్రెస్ నేతలు అబద్ధపు ప్రచారాలు చేసుకోవడం మానాలని ఇకనైనా పూర్తిస్థాయిలో రైతు భరోసా పడేలా చూడాలని లేకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల రవీందర్ ,మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాయిని రామచందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిలు ఎగిడి కృష్ణ ,కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి బురాన్ ,బిఆర్ఎస్ మండల్ యువజన విభాగ అధ్యక్షులు బీసా కృష్ణంరాజు ,ఆలేరు నియోజకవర్గ యువజన విభాగ నాయకులు జీవిలికపల్లి వెంకటేష్, బోట్ల శ్రీనివాస్ ,బొట్లపాడు ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ భూమండల యాదయ్య టౌన్ యూత్ అధ్యక్షులు బోట్ల మహేష్, బిఆర్ఎస్ మండల నాయకులు బాల్ద లింగం, భూమండ్ల బీరయ్య ,పన్నాల నవీన్ రెడ్డి, నాకిర్త ఉప్పలయ్య ,రేగు నాగులు ,కొల్లూరి మైసయ్య, బాల్ద ఐలయ్య, గంధమల మధు ,బోట్ల ప్రశాంత్, వంగపల్లి సురేష్, గాజుల దామోదర్ ,గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..






## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం), జూన్ 26 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మండలంలోని తుక్కాపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు, కూరేళ్ల గ్రామంలో సీసీ రోడ్డు పనులకు, పుల్లాయిగూడెం గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి కప్రాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు,వాటర్ ఫిల్టర్ ప్రారంభించారు.రాఘవాపురం గ్రామంలో సీసీ రోడ్డుకు, దుప్పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు, సర్వాపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు, లింగరాజుపల్లి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమీ పూజలు నిర్వహించారు. అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరా మర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.దుప్పలి ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ క్లాస్ రూమ్ పరిశీలించారు. ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు, విద్యార్థులు కోరిన మేరకు నూతన వాటర్ ప్లాంట్‌ను బీర్ల ఐలయ్య ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యులు, ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మున్సిపాలిటీ అపరిశుభ్రతపై అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సీరియస్

**మోత్కూరు, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
మునిసిపాలిటీ లలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మోత్కూరు పట్టణంలో పలు కాలనీలో సందర్శించి, మురికి కాల్వ నిర్మాణం, అపరిశుభ్రత పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో అధికారులతో ప్రజలతో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలోని కొన్ని వార్డులలో మంచినీటి సరఫరా లోపాలు, విధి దీపాలు పనిచేయకపోవడం, మురికి కాల్వల నిర్మాణం, శాని టేషన్ నిర్వాణ లోపాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలకు అంధవల్సిన సేవలు సకాలంలో అందడం లేదని విషయంపై మున్సిపల్ కమీషనర్, వార్డు అధికారులకు అగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలను మరోసారి ఉత్పన్నం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలనుంచి ఫిర్యాదులు రాకుండానే మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే 15 రోజులను ఆ"యా సమస్యలను పరిష్కరించాలని కమీషనర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం), జూన్ 26 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని లింగరాజు పల్లి గ్రామం లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నల్ల బాల నరసింహారెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా తాజా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ లింగరాజు పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి తాజా మాజీ సర్పంచ్ గీత విట్టల్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బుడిగి నరసింహ మరియు మేకల మహేష్ రెడ్డి నల్ల నరేష్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## సీపీఐ మండల నూతన కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు (ఎం), జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ 13వ మండల మహాసభ బుధవారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలో గల జెఏఎస్ గార్డెన్‌లో నిర్వహిం చారు. ఈ మహాసభలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది .సిపిఐ మండల కార్యదర్శిగా మారుపాక వెంకటేష్ ,సహాయ కార్యదర్శులుగా ఎండి నయీమ్, బత్తిని నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ సీనియర్ నాయకులకు, మండల నాయకత్వానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ మండలం ప్రాంతంలోని ప్రజా సమస్యల పైన పోరాడతామని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన పేదవారికి అందేలా పోరాటాలు నిర్వహిస్తామన్నారు .ఈ ప్రభుత్వం అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు త్వరలోనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి కాకుండా, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

## సిఐటియు పట్టణ కన్వీనర్‌గా అవుట రవీందర్

**నల్లగొండ,జూన్ 26 (వార్తా వేదిక సూర్య):**
సిఐటియు నలగొండ పట్టణ కన్వీనర్ గా అవుట రవీందర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి బుధవారం సిఐటియు నల్గొండ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశంలో నూతనంగా నల్గొండ టౌన్ సిఐటియు కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అవుట.రవీందర్ గతంలో నల్గొండ మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేస్తూ 20 సంవత్సరాల నుండి కార్మికవర్గం కోసం నాయకుడుగా పనిచేస్తున్నాడు. ఈ బాధ్యత



అప్పజెప్పినందుకు నా ఎన్నికకు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలియ జేశారు. నల్గొండ పట్టణంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల మీద పనిచేస్తానని ఏ కార్మికుడికి సమస్య వచ్చిన స్పందించి నా వంతు కృషి చేస్తానని రవీందర్ ఈ సందర్భంగా తెలియజేశారు. దేశవ్యాప్తంగా జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి అన్ని రంగాల కార్మికుల్ని సమ్మెలో పాల్గొని జయప్రదం చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.






## కక్కిరేణిలో విద్యార్థులకి మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

### ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్

**యాదాద్రి భువనగిరిజిల్లా బ్యూరో, జూన్ 26(వార్త వేదిక సూర్య):**
జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల లీగల్ సర్వీస్ రామన్నపేట ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రాజన్ బాబు సమక్షంలో లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, సమాజంలో మార్పు రావడానికి విద్యార్థులు పునాది అని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంలో విద్యార్థులు అలవాటు పడి వారి జీవితాలను అయోమయంలో పడేసుకుని కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదిగి తరతరాలు చెప్పుకునే విధంగా అభివృద్ధి చెందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఉపాధ్యాయులు వి.భద్రయ్య, ఎం.శేఖర్ రెడ్డి, వి.రమేష్, హెచ్.శ్రీనివాస రావు, వి.జ్యోతి, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.




## శుభకార్యంలో పాల్గొన్న పసునూరి యుగంధర్ రెడ్డి

**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్థానిక విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు మద్దిమడుగు వెంకటయ్య & నాగమ్మ దంపతుల



పిల్లలకు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరి యుగంధర్ రెడ్డి చ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీను, మస్కుల వెంకటేష్, జగటి శ్రీను, అందుగుల పరమేష్, గోపాల చారి, రామస్వామి,కృష్ణయ్య అందుగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మాజీ ఎంపిటిసి హన్మంత్ పెద్దమ్మ కొద్దిరోజుల క్రితం స్వర్గస్థులైనారు గురువారం నాడు దేవరకొండ పట్టణంలోని పెద్దమ్మగారి నివాసానికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, దేవేందర్ నాయక్, మాజీ ఎంపిపి జానీ యాదవ్, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## రమావత్ సాయికుమార్ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
చందంపేట మండలం మానవత్ తండాకు చెందిన రమావత్ సాయికుమార్ బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మానవత్ తండాలో సాయికుమార్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం సాయికుమార్ కుటుంబ



సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాయికుమార్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయికుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్, రామావత్ మోహన్ కృష్ణ,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్ నాయక్, మున్నా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏలే లక్ష్మీనారాయణ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణానికి చెందిన ఏలే యాదయ్య తండ్రి ఏలే లక్ష్మీనారాయణ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.



గురువారం దేవరకొండ పట్టణంలో లక్ష్మీనారాయణ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, గాజుల రాజేష్,కేతావత్ శంకర్ నాయక్, జూలూరు జ్యోతిబసు, తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబికా అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర ప్రజలపై ఉండాలి

### గోల్కొండ కోట అమ్మవారికి కుమ్మరులు తొలి బోనం సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాం : ఎలిమినేటి సాయి

**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
గోల్కొండ కోట జగదాంబికా మహాంకాళి, ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదం తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉంటుందని కుమ్మరి శాలివాహన యువజన సంగం రాష్ట్రఅధ్యక్షుడు ఎలిమినేటి సాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని గోల్కొండ కోటలో జగదాంబికా మహాకాళి, ఎల్లమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఆహ్వానం మేరకు గోల్కొండ కోట వెళ్లిన ఎలిమినేటి సాయి మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించుకునే బోనాల పండుగను ముందుగా గోల్కొండ కోట నుండి ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఇక్కడ ముందుగా కుమ్మరులు అమ్మవారికి మట్టి కుండలో బోనాన్ని సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. పూజా కార్యక్రమాలతో ప్రజలలో భక్తి భావాలు పెరిగి సన్మార్గంలో నడిచేందుకు, ఆయురారోగ్యాలతో



నిండు నూరేళ్లు ఉండేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న వ్యాపారిపై అడ్డుకున్న ఏబీవీపీ నాయకులు

**చిట్యాల రూరల్,జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల నగర శాఖ ఆధ్వర్యంలో నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న వ్యాపార కేంద్రాల విక్రయాలను అడ్డుకోవటం జరిగింది. తదనంతరం ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న వ్యాపార కేంద్రాలపై చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎబివిపి చిట్యాల నగర కార్యదర్శి కొంపల్లి సూర్య మాట్లాడుతూ...

నగరంలో లయోలా పాఠశాలల పేరు మరియు లోగోలతో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని వారిపై మున్సిపల్ శాఖ వారు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరగా మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు. కొంపల్లి సూర్య మాట్లాడుతూ మండల విద్యాధికారినీ పలుమార్లు సంప్రదించగా అందుబాటులో ఉండడంలేదు మరియు కనీసం స్పందించటం లేరని మండల విద్యా అధికారి నిర్లక్షం విడనాడి విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని యెడల మండల విద్యా అధికారీ వైఖరికి వ్యతిరేకంగా ఎబివిపి ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్, విద్యార్థి నాయకులు హనుమాన్, గణేష్, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):**
యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్ మరియు ఉమ్మడి చందంపేట మాజీ వైస్ ఎంపీపీ మాకట్ లాల్ చందంపేట మండలం యపాలబాయి తండా గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన దేవరకొండ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు నేనవత్ బాలునాయక్ సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్ల నమూనా పనులను శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హౌసింగ్ ఏఈ సందీప్, గ్రామపంచాయతీ సెక్రెటరీ విక్రమ్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కోల్ ముంతాల్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన

**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండలం కోల్ ముంతాల్ పహాడ్ గ్రామంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిటిసి మాడుగుల యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 సార్వత్రిక సమ్మె

### మధ్యాహ్న భోజన, ఆశా కార్మికుల సమ్మె నోటీసులు

**నల్లగొండ,జూన్ 26 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో డిఈఓ ఆఫీసు లో





సహాయ సంచాలకులకు, మధ్యాహ్న భోజన కార్మికుల, లైన్ వాడా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్మికుల సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన, ఆశ ,అంగన్వాడి, ఆర్ పి తదితర కార్మికులకు గౌరవ వేతనాలు, పారితోషకాల పేరుతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంద సంవత్సరాల కార్మికుల ఐక్య పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లందరినీ కార్మికులుగా గుర్తించి సంక్షేమ పథకాలన్నీ వర్తింపచేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలను తీసుకురావడం కార్మికులను దోపిడీ చేయడమేనని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి స్కీమ్ వర్కర్ల అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, నాయకులు అద్దంకి నరసింహ, ఎర్ర సౌజన్య, ఎడవెల్లి ప్రేమలత, ఎం శోభ తదితరులు పాల్గొన్నారు.

## యువకులు మత్తు పదార్థాలకు అలవాటు కావద్దు

**దేవరకొండ, జూన్ 26 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున గుడ్ ఈవెనింగ్ టు ఆల్ జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మరియు యాంటీ డ్రగ్ వీక్ లో బాగంగా గురువారం రోజున మల్లేపల్లి పట్టణం లో విద్యార్థులతో కలిసి పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం





జరిగింది . యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమం కొండమల్లేపల్లి ఇంచార్జి సిఐ రాజు మాట్లాడుతూ యువత మారక ద్రవ్యాలు వద్దు మత్తు పదాలకు దూరంగా ఉండాలని చదువుతున్నటువంటి యువకులు బానిస మత్తు పదార్థాలకు అలవాట్లు కాకుండా మంచిగా చదువుకొని మంచి ప్రయోజనకలు కావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ ఎంఈఓ , నాగేశ్వర రావు మరియు పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# గత మూడు సంవత్సరాలుగా ఫీజులు చెల్లించడం లేదు

### బెస్ట్ అవైలబుల్ స్కీమ్ స్కూల్ పేరెంట్స్ సంఘం ఆవేదన

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేత

**నల్లగొండ,జూన్ 26 (వార్తా వేదిక సూర్య):**
బెస్ట్ అవైలబుల్ స్కీమ్ స్కూల్ పేరెంట్స్ సంఘం ఆధ్వర్యంలో రోడ్డు భవనాల శాఖ మరియు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా తల్లి దండ్రుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సదుద్దేశంతో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని, ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది, కానీ ప్రభుత్వం నుండి గత మూడు సంవత్సరాలుగా ఫీజులు చెల్లించడం లేదు, ఫీజులు చెల్లించకపోవడంతో మేము స్కూల్ నడిపే పరిస్థితి లేదు అని, ప్రైవేట్ పాఠశాల యజమాన్యం ఫీజులు రానిది విద్యార్థులకు బుక్స్ మరియు నోట్ బుక్స్, స్కూలు



యూనిఫామ్ ఇవ్వడం లేదు, ఫీజులు చెల్లించాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకొస్తున్నారు అన్నారు. మా పిల్లలకు అధునాతనమైన ఐఐటి నీట్ విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ సభ్యులు మామిడి జగన్ బచ్చలకూరి కార్తీక్ దామెర రవికుమార్, నాగరాజు, బండారు శంకర్ , కట్ట నవీన్, దార్ల రాజు,పులిమెల అరుణ,కంచనపల్లి నవ్య,శివ,రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాము

### రవిగౌడ్ అధికార ప్రతినిధి

**నల్లగొండ,జూన్ 26 (వార్తా వేదిక సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికలు మూడు నెలల సమయంలోపు నిర్వహించాలని, హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అని అన్నారు. ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి, పద్దెనిమిది నెలల గడుస్తున్న కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు, ఎన్నికలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రవిగౌడ్ కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## కబేళాకు తరలిస్తున్న పశువుల లారీ పట్టివేత

చౌటుప్పల్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం స్టేజీ వద్ద గురువారం పశువులను కబేళాకు తరలించే వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. పశువులను లారీలో కబేళాకు తరలిస్తున్నట్లు పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు మండల పరిధిలోని ఖైతాపురం స్టేజి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో అటుగా వచ్చిన టీఎస్ 05 UF 2799 నెంబరు గల లారీ పోలీసులకు పట్టుబడింది. పట్టుబడిన లారీలో 02 ఆవులు, 43 ఎద్దులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా శ్రీకాకుళంలోని సంతలో పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్ కబేళాకు తరలిస్తున్నట్టు ఒప్పుకున్నాడు. మునుగోడు మండలం ఇప్పర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ సమంగి కృష్ణ (21) పై కేసు నమోదు చేసి పట్టుబడిన పశువులను హైదరాబాద్ లోని గోశాలకు తరలించినట్టు స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.



## డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత కృషి చేయాలి

**చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి**

చౌటుప్పల్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):
డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇంటర్నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడటం వల్ల యువత జీవితాలు నాశనం అవుతాయని, ఉజ్వలమైన భవిష్యత్తు పోతుందని,



మనలోని అవయవాలు పూర్తిగా దెబ్బతిని అనారోగ్యానికి గురవుతారని, కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటాయన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా తమ మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. తమ లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషిచేసి విజయం సాధించాలన్నారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని, 100, 1908, 14446 నెంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందని, అందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఏసీపీ మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, ఎస్సైలు యాదగిరి, నర్సిరెడ్డి, యాదవరెడ్డి, నాగేశ్వరరావు తదితర పోలీసులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**- జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ**

భువనగిరి, జూన్ 26 (వార్త వేదిక సూర్య): జులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని గురువారం నాడు స్థానిక పెద్ద ఇండస్ట్రీలో గ్యాస్ ఇండస్ట్రీలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. దేశంలో కార్మికుల వ్యతిరేక పాలన కొనసాగుతుంది మోడీ కార్మిక వ్యతిరేక విధానాలనపై జూలై 9న దేశవ్యాప్త సమ్మెను కోట్లాదిమంది చిన్న పరిశ్రమ యజమాన్యాలు స్వచ్ఛందంగా బందు చేసి రోడ్లపైకి నిరసన తెలియజేయాలని జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పిలుపునిచ్చారు. పరిశ్రమల్లో కార్మికులకు ఉద్యోగ భద్రత లేక సమయపాలన లేకుండా 12 గంటలు పని చేయిస్తూ అతి తక్కువ వేతనాలు ఇస్తూ కార్మికులను ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారు .కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను విస్మరిస్తూ నాలుగు కోడ్ గా విభజిస్తూ కార్మికులకు త్రీవంగా అన్యాయం చేస్తున్నారు అని ఆరోపించారు .
ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య కొలుపుల నాగరాజు మల్లారెడ్డి కార్మికులు పాల్గొన్నారు.



## ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా**

భువనగిరి టౌన్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):
ములుగు జిల్లా తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేకరి చల్లకొండ శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం రక్షణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









## మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):
చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలోని మోడల్ స్కూల్‌ను చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనకి చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో ప్రిన్సిపల్ అజారయ్య ను స్టాఫ్ సిబ్బంది వారి బోధన విధానం, హాజరు రిజిస్టర్,, పలు విషయాలపై చర్చించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి, మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యత గల భోజనాన్ని అందించాలని సూచించారు, అనంతరం హాస్టల్ ను, హాస్టల్లో ఉన్న బాలికలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, హాస్టల్లో ,క్లాస్ రూమ్‌లో డైనింగ్ హాల్లో, పరిసరాలు,పరిశుభ్రతగా ఉండాలని తెలిపారు, హాస్టల్లో ఉన్న విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు, వార్డెన్, వాచ్ మెన్ లు ఎప్పుడైన అందుబాటులో ఉండాలని ,నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయి హెచ్చరించారు.

ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎంఈఓ గురునాధరావు, ప్రిన్సిపల్ హాజరయ్య, విశ్రాంతి ఉద్యోగి కానుగుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేద ప్రజలపై భారం పడకుండా

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రయత్నం

- **గ్రామాలకు దగ్గరగా ఉన్న వాగుల నుండి ఉచితంగా ఇసుక తీసుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అధికారులకు ఫోను**
- **ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలకు మానవతా దృక్పథంతో తక్కువ ధరకే కంకరను ఇవ్వాలని క్రషర్ యజమానులను కోరిన రాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు, జూన్ 26 (వార్త వేదిక సూర్య):
ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేద ప్రజలకి ఆర్థిక భారం పడకుండా చూడాలని క్రషర్ యజమానులను బుధవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కోరారు. మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో మునుగోడు మండలానికి చెందిన పలు గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్ధిదారులు కలిసి స్థానికంగా వున్న వాగుల నుండే ఉచితంగా ఇసుకను తీసుకునే విదంగా అనుమతులు ఇప్పించాలని వారికి సూచించారు. వెంటనే మైనింగ్ అధికారులు, కలెక్టర్ గారితో మాట్లాడి అనుమతులు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే చెప్పిన విదంగానే అనుమతులు ఇస్తామని అధికారులు ఫోన్ లో తెలిపారు...

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే కంకర (కాంక్రీట్ లో ఉపయోగించే చిన్న సైజు రాయి)ను తక్కువ ధరకు ఇవ్వాలని క్రషర్ యజమానులను సైతం కోరారు.. మానవత దృక్పథంతో ఈ పని చేయండని ఎమ్మెల్యే కోరిన వెను వెంటనే క్రషర్ యజమానులు కూడా తమవంతుగా ధరలు తగ్గిస్తామని వారు తెలిపారు.

మరో వైపు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న సిమెంట్ పరిశ్రమల యజమానులతో కూడా మాట్లాడి ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుకునే పేదవారికి తక్కువ ధరకు సిమెంటు లభించేలా ప్రయత్నిస్తాన ని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలుగా పేదవారు సొంతింటి కలకు దూరంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశామని ఆ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వైపు నుండి వచ్చే నిధులతోపాటు, పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు, నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ కాస్ట్ తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.



## పలు సమస్యల మీద ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీవాసులు

ఎల్ బి నగర్, జూన్ 25 (వార్త వేదిక సూర్య):
నాగోల్ డివిజన్ పరిధిలోని నర్సింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్.1 అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పలు ప్రధాన సమస్యలు సుధీర్ రెడ్డికి వివరించారు. ప్రస్తుతం కాలనీ నందు ఇండ్లు పెరిగిపోయి అప్పట్లో నిర్మించిన డ్రైన్స్ సరిపోక డ్రైన్స్ పొంగిపొర్లుతున్నాయి.అలాగే మంచినీటి సౌకర్యం కూడా కల్పించాలని మరియు కాలనీ లో వోల్టేజ్ సమస్య కారణంగా నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి త్రీఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలని, నూతన రోడ్లు నిర్మించాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన డ్రైన్స్ విషయంలో అధికారులతో చర్చించి నూతన డ్రైన్స్ మంజూరు చేస్తామని,అలాగే మారుమూల ఉన్న ప్రతి ఒక్క ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పిస్తామని, నూతన ట్రాన్స్ఫార్మర్స్ విషయంలో అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేస్తామని తెలిపారు. ఈ పనులు పూర్తయ్యాక నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, కాలనీ గౌరవ అధ్యక్షులు అశోక్ రెడ్డి, అధ్యక్షులు రామచంద్రం యాదవ్, జనరల్ సెక్రటరీ అనిల్ రెడ్డి, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, పాండురంగం, శివకుమార్, నరేందర్, వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.





## మాదకద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఏఎస్సై మల్లేష్

**చందేపల్లి గురుకుల పాఠశాల, మోటకొండూరు మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు**

**మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్యక్రమం**

**విద్యార్థులు యువత ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ**

మోటకొండూరు, జూన్ 26 (వార్త వేదిక సూర్య):
మాదకద్రవ్యాల నివారణ మరియు అరికట్టుట ప్రతి ఒక్కరి బాధ్యత అని మోటకొండూరు ఏఎస్ఐ మల్లేష్ అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మోటకొండూరు ఎస్ హెచ్ ఓ ఉపేందర్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని చందేపల్లి గురుకుల పాఠశాలలో, మండల కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మత్తు మందు. కల్తీ కల్లు ,పొగ తాగడం , డ్రగ్స్ తీసుకోవడం వలన జరిగే నష్టాలను ఆరోగ్య సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ రవాణా జరక్కుండా చూడడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని అన్నారు .డ్రగ్స్ బారినపడి యువత తమ జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ గురించి సమాచారం అందితే టోల్ ఫ్రీ నెంబర్లు 100,112 నంబర్లకు సమాచారం ఇచ్చి డ్రగ్స్ నివారణలు మీ వంతు పాత్ర నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మధు ,జాన్ రెడ్డి, ఎస్పీఓ నారాయణ ,విద్యార్థులు యువత, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు



## ప్రతిభ గల విద్యార్థులకు విద్యా, వికాస పురస్కారాలు

**వినయ, వివేక, వికాసంతో విద్యనభ్యసించాలి.**

**ప్రభుత్వ విద్యకు పట్టాభిషేకం చేద్దాం....**

**విశ్రాంత ఎంఈఓ కృష్ణమూర్తి**

చౌటుప్పల్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):
విద్యార్థులు వినయ ,వివేక, వికాసంతో విద్యనభ్యసించి సౌశీల్యమును పెంపొందించుకోవాలని విశ్రాంత మండల విద్యాధికారి ఎంఎస్ కృష్ణమూర్తి తెలిపారు. చౌటుప్పల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1978 -79 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన బొమ్మ గోని రామ్ చరణ్ కు "సిద్దార్థి" పురస్కారం తోపాటు నగదు పారితోషికము, పదవ తరగతి వార్షిక పరీక్షలో బాలికల విభాగములో ఆంగ్లం లో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన చేకూరి ఐశ్వర్య కు శ్రీ విద్యా పురస్కారమును, నగదు పారితోషికము, బడుగు రామస్వామి కమలమ్మ వికాస పురస్కారమును తొమ్మిదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన షేక్ అఫ్రీన్ కు నగదు పారితోషికం ను విశ్రాంత ఎంఈఓ కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజే శారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు పట్టాభిషేకం చేయడం కొరకు పిల్లల తల్లిదండ్రులు, సేవా దృక్పథం కలిగిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలన్నారు. జ్ఞానము వెనుక పరిగెత్తితే విజయం తనంతట తాను మీ దరి చేరుతుందని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ విద్యా, వికాస పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమనకు అధ్యక్షత వహించిన పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యుత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు డిజిటల్ విద్యా విధానములో విద్య ను విద్యార్థులకు అందిస్తున్నామని పేర్కొన్నారు . బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చైర్మన్, పాఠశాల పూర్వ విద్యార్థి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విశ్లేషణాత్మక నైపుణ్యాలు, నిర్ణయాత్మక ఆలోచనలు, నవ కల్పనలు రూపుదిద్దుకోవడానికి కృత్రిమ మేధస్సు కన్నా మానవ మేధస్సును విద్యార్థులు పెంపొందించుకోవాలని, గురువుల ఎడల పూజ్య భావమును కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళ్లెం అంజిరెడ్డి, కర్నాటి సత్యనారాయణ, చింతల కరుణాకర్ రెడ్డి, బొబ్బిల్ల వెంకటేశ్వరకుమార్, అంబటి ప్రమీల, లలిత, దొమ్మాటి యాదగిరిరెడ్డి, బడుగు జయప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# సినిమా పట్ల ఎంతో ప్యాషన్ ఉండే విజయ్ ఆంటోని మేకింగ్ అంటే నాకు చాలా ఇష్టం..

## 'మార్గన్' ప్రీ రిలీజ్ లైవ్ ఇంటరాగేషన్ ఈవెంట్‌లో నిర్మాత సురేష్ బాబు

విజయ్ ఆంటోని నటిస్తూ, నిర్మించిన 'మార్గన్' చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈ సినిమాను జూన్ 27న సురేష్ బాబు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ సందర్భంగా మార్గన్ ప్రీ రిలీజ్ లైవ్ ఇంటరాగేషన్ అనే ఓ ఈవెంట్‌ను చిత్రయూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు మాట్లాడుతూ .. 'విజయ్ ఆంటోని గారిని నేను ఎప్పటి నుంచో ఫాలో అవుతున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ నుంచి హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా ఆయన ప్రయాణాన్ని చూస్తూ ఉన్నాను. ఆయనకు సినిమా పట్ల చాలా ప్యాషన్ ఉంది. నేను అలాంటి వారు తీసే చిత్రాల్ని చూసేందుకు ఇష్టపడుతుంటాను. అందుకే నేను 'మార్గన్' మూవీని తీసుకుని తెలుగులో రిలీజ్ చేస్తున్నాను. ఆయన ప్రొడక్షన్ కంపెనీ, వాల్యూ, మేకింగ్ అన్నీ కూడా నాకు చాలా ఇష్టం.' అని అన్నారు.

విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. 'మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ బాబు గారికి చాలా ధన్యవాదాలు. ఆయన చాలా గొప్ప నిర్మాత. భవిష్యత్తులో ఆయనతో కలిసి పని చేయాలని అనుకుంటున్నాను. ఆయన మా సినిమాను రిలీజ్ చేస్తుండటమే మా మొదటి సక్సెస్. లియో జాన్ పాల్ ఈ మూవీని అద్భుతంగా తీశారు. ఇదొక నార్మల్ సీరియల్ కిల్లర్ చిత్రంలా ఉండదు. ఇందులో చాలా లేయర్లు ఉంటాయి. నేను కంటెంట్ గురించి ఎక్కువ మాట్లాడితే కథ రివీల్ అవుద్ది. ఫస్ట్ ఫ్రేమ్ నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ఎంగేజింగ్‌గా ఉంటుంది. నేను ఈ సినిమాకు సంగీతాన్ని అందించాను. భద్రకాళి, లాయర్ చిత్రాలకు కూడా సంగీతాన్ని అందిస్తున్నాను. నేను ప్రస్తుతం ఆరేడు సినిమాల్ని నిర్మిస్తున్నాను. మా 'మార్గన్' ప్రస్తుతం తమిళ, తెలుగులో రిలీజ్ చేస్తున్నాను. మా సిస్టర్ సన్ అజయ్ ధీషన్ బిచ్చగాడు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. అతడ్ని ఈ చిత్రంతో నటుడిగా పరిచయం చేస్తున్నాను. భాష్యశ్రీ గారి పాటలు, మాటల వల్ల ఇది పూర్తి తెలుగు సినిమాగా అనిపిస్తోంది. బ్రిగిడ, దీప్శిఖ గొప్పగా నటించారు. జూన్ 27న రాబోతోన్న మా 'మార్గన్' సినిమాను అందరూ చూడండి' అని అన్నారు.

అజయ్ ధీషన్ మాట్లాడుతూ.. 'మా 'మార్గన్' మూవీ రేపు (జూన్ 27) రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి. రెగ్యులర్ క్రైమ్ థ్రిల్లర్‌లా ఉండదు. ఓ కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది. ఫస్ట్ నుంచి లాస్ట్ వరకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా ఉంటుంది. మా డైరెక్టర్ లియో జాన్ పాల్ నా మీద ఎంతో నమ్మకంతో అవకాశం ఇచ్చారు. నన్ను నమ్మి ఛాన్స్ ఇచ్చినా ఫాతిమా గారికి, విజయ్ గారికి థాంక్స్' అని అన్నారు.

బ్రిగిడ మాట్లాడుతూ.. 'మా మూవీని తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ గారికి థాంక్స్. 'మార్గన్'తో ఆడియెన్స్ ముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. ప్రతీ సారి తెలుగు ఆడియెన్స్ నన్ను ఎంకరేజ్ చేస్తూనే వచ్చారు. ఈ చిత్రంతోనూ నన్ను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. జూన్ 27న మా 'మార్గన్' రాబోతోంది. అందరూ చూడండి. నాకు ఈ అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోని గారికి థాంక్స్' అని అన్నారు.

దీప్శిఖ మాట్లాడుతూ .. "మార్గన్' చిత్రంలో నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోని గారికి, లియో జాన్ పాల్ గారికి థాంక్స్. మా సినిమాను సురేష్ బాబు గారు రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీ టీంతో పని చేయడం వల్ల ఎంతో నేర్చుకున్నాను. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని గారి మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. మా సినిమాను అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.రైటర్ భాష్య శ్రీ మాట్లాడుతూ .. 'విజయ్ ఆంటోని గారితో నా ప్రయాణం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 127 నిమిషాల నిడివితో రాబోతోన్న ఈ చిత్రం ప్రతీక్షణం ఎంగేజింగ్‌గా ఉంటుంది. ఎక్కడా కూడా బోర్ కొట్టదు. బ్రిగిడ, దీప్శిఖ, అజయ్ పాత్రలు అద్భుతంగా ఉంటాయి. నన్ను నమ్మి అవకాశం ఇస్తున్న విజయ్ ఆంటోని గారికి థాంక్స్. ఇది థియేటర్లో చూడాల్సిన సినిమా. అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు.

# నా రీ ఎంట్రీకి "తమ్ముడు" సరైన మూవీ : నటి లయ

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు నటి లయ. "తమ్ముడు" సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు ఝాన్సీ కిరణ్మయి క్యారెక్టర్ లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు నటి లయ.



– నేను 2023 ఫిబ్రవరిలో ఇండియాకు వచ్చాను. ఇక్కడ కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ కు ఇంటర్వ్యూస్ ఇచ్చాను. ఆ ఇంటర్వ్యూస్ చూసి జూన్ లో "తమ్ముడు" మూవీ టీమ్ నుంచి కాల్ వచ్చింది. నేను తీసుకున్న కొన్ని ఫొటోస్ పంపిస్తే, వాటిలో ఈ క్యారెక్టర్ కు సెట్ అయ్యేలా కనిపించలేదు. దాంతో మళ్లీ ఫొటోషూట్ చేసి పంపమన్నారు. ఆ ఫొటోస్ చూసి నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. అప్పటికి లైన్ గా "తమ్ముడు" కథ తెలుసు. నా రీ ఎంట్రీకి ఇది సరైన సినిమా అనిపించింది. క్యారెక్టర్ కోసం కొంచెం లావు కావాలని చెప్పారు. స్వీట్స్ తిని బరువు పెరిగాను. ఈ మూవీ కోసం కొన్ని నెలల పాటు ఇక్కడే ఉన్నాను.

– "తమ్ముడు" మూవీలో ఝాన్సీ కిరణ్మయి అనే క్యారెక్టర్ లో నటించాను. తనొక ఆఫీసర్. స్ట్రిక్ట్ గా ఉంటుంది. కుటుంబాన్ని చూసుకుంటూనే, ఆఫీసర్ గా నా బాధ్యతలు నిర్వర్తిస్తుంటాను. హీరో నితిన్ కు సోదరి పాత్ర నాది. ఈ చిత్రం కోసం అడవిలో షూటింగ్ చేశాం. రోజూ యూనిట్ లో ఎవరో ఒకరికి గాయాలు అయ్యేవి. షూటింగ్ పిక్నిక్ లా చేశామని చెబుతుంటారు. కానీ మేము పిక్నిక్ లా చేయలేదు. కష్టపడాల్సి వచ్చింది. మూవీ బాగా వస్తుందనే సంతోషంలో అంతా యూనిటీగా పనిచేశాం. ఈ సినిమా షూటింగ్ కాదని ఎవరూ ఎక్కడికీ వెళ్లలేదు. చాలా డెడికేటెడ్ గా వర్క్ చేశాం.

– నితిన్ తో వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. తను స్టార్ హీరో అయినా చిన్న పిల్లాడిలా మా అందరితో కలిసిపోయారు. పర్ ఫార్మెన్స్ పరంగా చూస్తే ఈ సినిమాలో నితిన్ చాలా మెచ్యూర్డ్ గా కనిపిస్తాడు. చాలా కష్టమైన సీన్స్ కూడా ఈజీగా చేశాడు. సీన్స్ కోసం చేసిన ప్రిపరేషన్ వల్లే అంత సులువుగా నటించగలిగారు. తమ్ముడు అనే టైటిల్ ఈ సినిమాకు యాప్ట్. మీరు సినిమా చూశాక చెబుతారు. పవన్ కల్యాణ్ గారి తమ్ముడు మూవీకి ఈ చిత్రానికి పోలిక లేదు.

– నేను గతంలో సినిమాల్లో నటించినప్పటికి ఇప్పటికి చాలా మార్పులు వచ్చాయి. ప్రమోషన్ విషయం తీసుకుంటే అప్పుడు ఆడియో ఫంక్షన్, థియేటర్ విజిటింగ్, 100 డేస్ ఫంక్షన్ ఉండేది. ఇప్పుడు చాలా ఈవెంట్స్ చేస్తున్నారు. తమ్ముడు మూవీకి చేసిన ఈవెంట్స్ కు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు వస్తున్నారు. నేను హీరోయిన్ గా నటించినప్పుడు కూడా సింపుల్ గానే ఉన్నాను. ఒక స్టార్ హీరోయిన్ గా కాకుండా ప్రేమించులో మీనాగా, మిస్సమ్మలో రత్నమాలగానే ప్రేక్షకులు నన్ను చూశారు. అందుకే ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేస్తున్నప్పుడు సెట్ లో ఆ తేడా తెలియడం లేదు.

– ఈ సినిమా కోసం ఇండియా రావాలనుకున్నప్పుడే అక్కడ యూఎస్ లో జాబ్ మానేశాను. అవకాశాలు కోరుకున్నప్పుడు రావు. అందుకే ఇండస్ట్రీలో వచ్చిన అవకాశం వదులుకోకూడదని వచ్చేశా. ఝాన్సీ కిరణ్మయి క్యారెక్టర్ ఎక్కువగా మాట్లాడదు. కానీ మాట్లాడినప్పుడు చాలా పవర్ ఫుల్ గా చెబుతుంది. ఈ క్యారెక్టర్ గురించి దర్శకుడు శ్రీరామ్ వేణు గారు చెప్పినప్పుడు ఝాన్సీ కిరణ్మయి స్ట్రాంగ్ వుమెన్, తను అనుకున్నది చేస్తుంది. ఏది ఏమైనా భయపడదు అని చెప్పారు. ఆయన చెప్పినట్లే నటించాను. ఈ క్యారెక్టర్ లో ఆ స్ట్రిక్ట్ నెస్ తో పాటు ఎమోషన్, అఫెక్షన్ కూడా ఉంటాయి.

– అడవిలో షూటింగ్ చేసిన ఎక్స్‌పీరియన్స్ మర్చిపోలేం. చాలా దెబ్బలు తగిలాయి. కొన్ని సీన్స్ లో చెప్పులు వేసుకోలేదు. రాళ్లు కాళ్లకు తగిలేవి. నేనే కాదు టీమ్ లో డైరెక్టర్ గారితో సహా సిక్ అయ్యాం. నితిన్ గారితో నాకు ఫస్ట్ కొన్ని రోజులు కాంబినేషన్ సీన్స్ లేవు. ఆ తర్వాత కలిసి చేశాం. డైరెక్టర్ శ్రీరామ్ వేణు గారు సెట్ లో చాలా స్ట్రిక్ట్ గా ఉండేవారు. నేను డబ్బింగ్ చెప్పినంత వరకు మూవీ కంటెంట్ చూశాను. చాలా బాగా, ఇంపాక్ట్ ఫుల్ గా వచ్చింది.

– నా కెరీర్ లో ఇప్పటిదాకా ఒక సాధారణ అమ్మాయి పాత్రల్లోనే నటించాను. తమ్ముడు మూవీలో మాత్రం స్ట్రాంగ్ వుమెన్ గా నటించే అవకాశం దక్కింది. ఈ కథలో ప్రతి పాత్రకు ఓ ఇంపార్టెన్స్ ఉంటుంది. ఎవరూ ఊరికే కనిపించరు. బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్ పూర్తిగా భిన్నంగా ఉంటుంది.

# సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక

2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవటమే కాదు.. బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్సులో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నంలోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.



పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్సులో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. ఆయ్, క వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఈమె పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నిర్మించిన జీ5 వారి హలో వరల్డ్, సోనీ లివ్ వారి బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌ల్లో ద్వారా తెలుగు కి పరిచయం అయ్యారు. ఇంకా ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శీను, సుఖ్వీందర్ సింగ్, అరుణ భిక్షు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా.. సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు.


## జులై 11న థియేటర్స్‌లో

# మిరపకాయ్ రీ రిలీజ్

మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్టూ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ హీరోగా ఎల్లో ఫ్లవర్స్ బ్యానర్ పై నిర్మాత రమేష్ పుప్పాల నిర్మించిన చిత్రం 'మిరపకాయ్'. 2011 సంక్రాంతికి విడుదలై మ్యూజికల్ బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు మేకర్స్, ట్రైలర్ కు అభిమానుల నుండి అలాగే సినీ ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభిస్తోంది. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.ఇటీవల రవితేజ నటించిన నేనింతే చిత్రం విడుదలై మంచి ఓపెనింగ్స్ ను రాబట్టుకుంది, అదే తరహాలో మిరపకాయ్ సందడి చేయబోతోంది.



# 'కూలీ' తెలుగు రైట్స్ సొంతం చేసుకున్న ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్



సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా డి. సురేష్ బాబు, సునీల్ నారంగ్, దిల్ రాజు యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసీవ్ హైప్‌ను సూచిస్తోంది. LCU చిత్రాలన్నీ గతంలో బ్లాక్ బస్టర్ విజయాలు సాధించిన నేపథ్యంలో హక్కుల కోసం గట్టి పోటీ ఏర్పడింది.


రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. తాజాగా విడుదలైన మాస్ సాంగ్ 'చికిటు' అదరగొట్టింది. ఆనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించిన ఈ పాటలో ఆయన స్వరాలతో పాటు అరివు కూడా పాటను హై ఎనర్జీగా పాడారు. పాటలో టి. రాజేందర్ సౌండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సూపర్‌స్టార్ రజనీకాంత్ డాన్స్, విజువల్స్ ఫ్యాన్స్‌కు ఫుల్ ఫీస్ట్‌లా ఉన్నాయి. ఈ పాటకు శ్రీనివాస మౌళి సాహిత్యం అందించారు.

కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. ఆనిరుధ్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్. ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.

# ఆగస్ట్ 14న 'వార్ 2' రిలీజ్

భారతదేశపు ప్రముఖ సినిమా నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిలింస్ దేశంలో అతిపెద్ద సినిమాటిక్ ఫ్రాంఛైజీలకు కేరాఫ్‌గా నిలుస్తోన్న ఈ సంస్థ, మోస్ట్ అవెయిటింగ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఆఫ్ ది ఇయర్ 'వార్ 2'ను ఆగస్టు 14, 2025న ఐమాక్స్ థియేటర్లలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఉత్తర అమెరికా, మిడిల్ ఈస్ట్, యుకె, యూరప్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, సౌతీఈస్ట్ ఆసియా సహా భారతదేశంలో ఐమాక్స్ థియేటర్లలో విడుదల కానుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు నెక్స్ట్ లెవల్లో ఓ అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్‌ను ఈ చిత్రం అందించనుంది. YRF స్పై యూనివర్స్‌లో వార్ 2 చిత్రం లేటెస్ట్‌గా రూపొందిన భారతదేశపు అతిపెద్ద, అత్యంత విజయవంతమైన ఫిలిం ఫ్రాంఛైజీలలో ఒకటి. పఠాన్, టైగర్ 3, వార్ మొదటి భాగం వంటి బ్లాక్‌బస్టర్‌ల తర్వాత రాబోతున్న కొత్త మూవీ ఇది. 2023లో విడుదలైన పఠాన్ భారతీయ బాక్సాఫీసులో అత్యధిక ఐమాక్స్ కలెక్షన్లలో ఒకటిగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇది ఈ స్పై యూనివర్స్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ ఏంటో తెలియజేస్తోంది.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**